# "దారిప్రక్క చెట్టుక్రింద..."

కాకాని కమల

సాయంత్రం...

సమయం ఆరు గంటలు కావస్తోంది.

దీపాలు వెలిగించే వేళ...

దక్షిణ దిశగా చల్లగాలి తిరిగింది.

ఆఫీసులు వదిలే సమయం కావడంతో రోడ్లన్నీ రద్దీగా వున్నాయ్.

రామ్మూర్తి అలసటగా ఆఫీసు మెట్లు దిగి తన సైకిల్ మీద ఇంటికి బయలు దేరాడు.

రకరకాల మోటార్ వాహనాల్ని తప్పించుకుంటూ మెయిన్ రోడ్డు జంక్షన్ దాటి టర్నింగ్ తిరగబోతున్న రామ్మూర్తి సైకిల్ షడన్ బ్రేక్ పడింది.

ఎదరుగా ఫుట్ పాత్‌పై చెట్టు కింద గుమిగూడిన జనంపై అతని దృష్టి నిలిచిపోయింది.

కళ్ళ ముందు కనిపిస్తున్న ఆ దీనాతిదీనమైన దృశ్యాన్ని చూడగానే అతని గుండె చెదిరినట్లు అయ్యింది. అతని కళ్ళల్లో అప్రయత్నంగానే గిరున నీళ్ళు తిరిగాయ్.

ఎదురుగా ...

ఫుట్‌పాత్ మీద...

చెట్టు కింద...

ఓ ముసిల్ది దైన్యంగా రూపు దాల్చిన దుఃఖంలా కూర్చుని వుంది.

ఆ ముసల్దాని వయసు యాభై - అరవై మధ్యన వుంటుంది. తలంతా నెరిసి తెల్లగా ముగ్గు బుట్టలా వుంది. పళ్ళు చాలా వరకు వూడిపోవడంతో బోసినోరు కనిపిస్తోంది. శరీరం అంతా మకిలిపట్టి బాగా ముడతలు పడిపోయింది. నవనాడులు కృంగిపోయినట్టు దీనంగా రెండు చేతులు నెత్తిన పెట్టుకుని ఏడుస్తూంది.

గాజు గుడ్లులాంటి లోతుకు పోయిన ఆ ముసల్దాని కళ్ళలోంచి కన్నీరు ధారగా జారిపోతూంది.

ఆ ముసల్దాని ముందు నేల మీద ఓ దుప్పటి పరచి వుంది.

ఆ దుప్పటి మీద ఓ చిన్న పిల్లవాడి శవం!

కాళ్ళ నుంచి తలదాకా ఓ తెల్లటి గుడ్డని ఆ పిల్లాడి శవం మీద కప్పింది.

ఆ దుప్పటి నిండా ఎర్రగా నెత్తుటి మరకలు...

తల, కాళ్ళు తప్పించి ఆ శవం మొఖం సరిగా కనిపించడం లేదు.

ఆ పిల్లవాడి వయసు ఎంత ఎక్కువగా అంచనా వేసినా పన్నెండేళ్ళ లోపే వుంటుంది.

ఎప్పుడనగా చనిపోయ్యాడో గాని ఈగలు జోరుగా ముసురుతున్నాయ్.

శవం కుళ్ళి సన్నగా నీచువాసన వేస్తోంది.

ఆ ముసిల్ది గుండెలు బాదుకుంటూ చచ్చిపోయిన తన మనవడ్ని తల్చుకుని తల్చుకుని ఏడుస్తోంది.

ఆ పిల్లాడు యాక్సిడెంట్‌లో చచ్చిపోయాడట. సరియైన సమయంలో ఆపరేషన్ జరిగివుంటే తన మనవడు బ్రతికేవాడని, తన కటిక పేదరికం వల్ల మనవడ్ని చేజేతులా చంపుకున్నాని ఆ ముసిల్ది చెప్పుకుని ఏడుస్తూంది.

ఇప్పుడు ఆ పిల్లాడ్ని పూడ్చిపెట్టడానికి కూడా డబ్బులేదట.

ఆ విషయం ఆ ముసల్దాన్ని చూస్తూనే తెలుస్తూంది.

అందుకే రోడ్డు ప్రక్క శవాన్ని పెట్టుకుని ఏడుస్తూ వచ్చిపోయే వాళ్ళని ధర్మం కోసం చెయ్యి చాచి అడుక్కొంటూంది.

ఆ ముసల్దానికి ఆ మనవడు తప్పించి "నా" అనే వాళ్ళు ఎవరూ లేరుట.

ఆ వివరాలన్ని ఆ ముసిల్దే ఏడుస్తూ చెప్పుకుంటూంది.

దారిపోయే జనాలు ఆ పిల్లవాడి శవం ముందు ఓ క్షణం ఆగి జేబుల్లోంచి పావలా, అర్థా చిల్లర తీసి శవం మీద వేసి మరీ కదులుతున్నారు.

ఆ ముసల్దాన్ని, శవాన్ని చూస్తుంటే రాతి గుండెలు కూడా కరుగుతున్నాయ్.

రివ్వున కార్లలో వెళ్ళే వాళ్ళు కూడా ఆ శవం దగ్గరకి వచ్చేసరికి గుంపు కట్టిన జనం వల్ల కారు స్లో చేసి, పర్సులోంచి అంతో ఇంతో తీసి ముసిల్ది పరిచిన గుడ్డ మీద వేసి మరీ వెడుతున్నారు.

శవం చుట్టూ చిల్లర బాగానే పడింది.

ఆ ముసిల్దాని దైన్యత్వం ప్రతి ఒక్కరి గుండెని కదిలిస్తూంది. పరమ పిసినారిని కూడా కరిగించి పది పైసలు దానం చేసేలా చేస్తూంది.

దారి ప్రక్క చెట్టు క్రింద
ఆరిన కుంపటి విధాన
కూర్చున్నది ముసల్దొకతి
మూలుగుతూ ముసురుతున్న
ఈగలతో వేగలేక........." అన్న కవిత్వం అప్రయత్నంగా రామ్మూర్తి మనసులో మెదిలింది.

సైకిల్ స్టాండ్ వేసి పర్సులోంచి ఒక రూపాయి కాగితం తీసి ఆ ముసల్దాని దగ్గరకు వెళ్ళి ఆ శవం మీద దానం చేశాడు.

"ధరమ పెబువులు... నాయనలారా..." అంటూ ఆ ముసిల్ది రెండు చేతులు జోడించి కుళ్ళి కుళ్ళి ఏడుస్తూనే వుంది.

దాని శోకం అందరి గుండెల్ని చిమ్మకత్తుల్లా చీలుస్తూనే వుంది.

నిజానికి రామ్మూర్తికి రూపాయి ధర్మం చేసే శక్తి లేదు. అతనిదీ బడుగు బ్రతుకే. ఈసురో జీవితమే. కాని......

"ధన్ ...... ధన్......"

హఠాత్తుగా బాంబు పేలిన శబ్దం అయ్యింది.

రామ్మూర్తి చప్పున ఆలోచనల్లో నుంచి తేరుకుని తల తిప్పి చూశాడు.

గుమిగూడిన జనంలో కలకలం.

"ఐష్ష్..." అంటూ పోలీస్ విజిల్సు

జనం గుమి గూడడంతో ట్రాఫిక్ బాగా 'జామ్' అయింది.

రామ్మూర్తి సైకిల్ మీద లాఠీతో టకటకా దెబ్బ పడింది. రామ్మూర్తి గభాల్న పర్సు జేబులో పెట్టి సైకిల్ ఎత్తి ఫుట్ పాత్ మీదికి తీసి కాస్త దూరంగా హోటల్ ముందు ఆపాడు.

సైరన్ వేస్తూ పోలీస్ జీప్ వచ్చి గుంపు మధ్య ఆగింది. అందులోంచి దిలదిల్లాడుతూ దిగిన పోలీసులు ముసిల్దాన్ని చుట్టు ముట్టారు... జీపు దిగిన... ఎస్.ఐ. చేతిలో లాఠీతో ముసిల్దాని నడుం మీద 'ఠక్' మని దెబ్బ

వేశాడు.

"అబ్బా" ఆ దెబ్బ తన నడుం మీదే పడినట్టు రామ్మూర్తి నరాలు జివ్వుమన్నాయ్.

పోలీసుల్ని చూడగానే ముసిల్ది లబలబ లాడుతూ ఏడుపు లంకించుకుంది.

ఎస్.ఐ. దూకుడుగా ముసిల్దాని రెక్క పట్టుకుని లేవ నెత్తాడు. కళ్ళు ఎర్రగా, ఎంత నిప్పుల్లా చేసి సింహంలా గర్జిస్తూ అన్నారు.

"ఏవే... దొంగముం...... నిన్ను ఎన్నిసార్లు నడుంలు ఇరగ్గొట్టి జైల్లోకి తోసినా నీకు ఇంకా బుద్ధి రాలేదా? చచ్చేదాకా ఇలా మా ప్రాణాలు తింటూనే వుంటావా? ముసిలి ముం......వి కదా అని జాలి తలుస్తూ వుంటే మరీ కేడీ ముం......వి అయిపో తున్నావ్ జైల్లోకి తోసి ఉరికంబం ఎక్కించమంటావా?" అంటూ కరకర మండే నిప్పుల్లాంటి చూపుల్తో పిడుగులా గర్జిస్తూ చేతిలోని లాఠీతో ఇంకో రెండు దెబ్బలు వేశాడు.

ఆ దెబ్బకి ముసిల్ది గొంతంతా పెంచి ఓ పెద్ద రాగం తీస్తూ......"

"ఓరి దేవుడా... నేనేం చేతురా నాయనా...... నా...మ...న...వ...డు... న...చ్చి... నేనేడుస్తుంటే ఓ...అ...మ్మో... ఈ......"

"ఛత్! నోరు ముయ్..." ముసల్దాని నోటిమీద లాఠీతో ఇంకో దెబ్బ వేశాడు ఎస్.ఐ.

ఆ దెబ్బకి ముసిల్దాని పళ్ళు కదిలి కొద్దిగా రక్తం మూతి ప్రక్క నుంచి జారింది.

పోలీసులు జులుంకి చుట్టు మూగిన జనంలో క్రోధం పెళ్లుబికింది.

సుమారు యాభై ఏళ్ళ వయసులో కాస్త బట్ట తలతో వున్న ఒక వ్యక్తి వచ్చి గబ గబా జనం లోంచి దొమ్చుకుని వచ్చి ధైర్యంగా ఎస్.ఐ. చేతిలోంచి లాఠీ గుంజుకున్నాడు.

"ఏంటండీ ఈ అన్యాయం? ఏదో పేదరాలు. మనవడు చచ్చి ఆ ముసల్ది ఏడుస్తుంటే అలా కొడతా రేంటి?"

ఎస్.ఐ. వ్యంగ్యంగా నవ్వాడు.

"ఆ మీ లాంటి ధర్మ ప్రభువులు వుండబట్టే ఈ ముసిల్ది ము... ఇలా తయారైంది. ఇది చేసే వెధవ పన్లకి లాఠీతో కొట్టడం కాదు... ఈ ముసిల్ది ముం......... నిలువునా నరికినా పాపంలేదు. స్టేషన్‌కి రండి. దీని మీద ఎన్ని రకాల కేసులు నమోదు అయ్యాయో చూపిస్తాను. ఈ ముసలి దానికి నలుగురు కొడుకులు. ఆ నలుగురూ గూండా వెధవలు. సిటీలోనే కాక చుట్టు ప్రక్కల నాలుగు వూళ్ళ వరకు నెంబర్ వన్ రౌడీలు. కొడుకులకి బుద్ధి చెప్పడం పోయి వాళ్ళకి తందానా అంటుంది ఈ ముసిల్ది."

"అలాగా!?" పెద్ద మనిషి విస్తుబోయాడు.


ఎస్.ఐ. ఒంకరగా నవ్వి అన్నాడు. "అంతేనా? ఇంకా వినండి దీని కథ. ఈ రోజు తెల్లవారు ఝామున హై వేలో ఆక్సిడెంట్ జరిగింది. ఆ ప్రమాదంలో ఈ

## పనికిరానిది

ఒక రోజు పార్లమెంటులో ప్రధాని నెహ్రూజీ 1961లో జరిగిన ఇండియా-చైనా సరిహద్దుల వివాదం గురించి ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని సమర్థిస్తూ మాట్లాడుతూ-

"చైనా ఆక్రమించిన మన దేశం భూమి ఎందుకూ పనికిరాని బీడు. అందులో గడ్డిపోచ కూడా మొలవదు" అని అన్నాడు. నెహ్రూ ప్రసంగం అయిన వెంటనే మహావీర్ త్యాగి, గొప్ప పార్లమెంటు సభ్యులలో ఒకరైనవారు లేచి "నా తలను ఒకసారి తిలకించండి" అని తన బోడి తలను చూపిస్తూ "ఈ తలమీద కూడా ఒక గడ్డిపోచ కూడా మొలవదు. కనుక ఇది ఎందుకూ పనికిరానిది అని అనగలరా?" అని అన్నాడు అందరితోపాటు నెహ్రూజీ కూడా విరగబడి నవ్వాడు.

— కోలార్ కృష్ణ అయ్యర్



వేశాడు.

"అబ్బా" ఆ దెబ్బ తన నడుం మీదే పడినట్టు రామ్మూర్తి నరాలు జివ్వుమన్నాయ్.

పోలీసుల్ని చూడగానే ముసిల్ది లబలబ లాడుతూ ఏడుపు లంకించుకుంది.

ఎస్.ఐ. దూకుడుగా ముసిల్దాని రెక్క పట్టుకుని లేవ నెత్తాడు. కళ్ళు ఎర్రగా, చింత నిప్పుల్లా చేసి సింహంలా గర్జిస్తూ అన్నారు.

"ఏవే... దొంగముం...... నిన్ను ఎన్నిసార్లు నడుంలు ఇరగ్గొట్టి జైల్లోకి తోసినా నీకు ఇంకా బుద్ధి రాలేదా? చచ్చేదాకా ఇలా మా ప్రాణాలు తింటూనే వుంటావా? ముసిలి ముం......వి కదా అని జాలి తలుస్తూ వుంటే మరీ కేడీ ముం......వి అయిపో తున్నావ్ జైల్లోకి తోసి ఉరికంబం ఎక్కించమంటావా?" అంటూ కరకర మండే నిప్పుల్లాంటి చూపుల్తో పిడుగులా గర్జిస్తూ చేతిలోని లాఠీతో ఇంకో రెండు దెబ్బలు వేశాడు.

ఆ దెబ్బకి ముసిల్ది గొంతంతా పెంచి ఓ పెద్ద రాగం తీస్తూ......"

"ఓరి దేవుడా... నేనేం చేతురా నాయనా...... వా...మ...న...వ...డు... న...చ్చి... నేనేదుస్తుంటే ఓ...అ...మ్మో... ఈ......"

"ఛత్! నోరు ముయ్..." ముసల్దాని నోటిమీద లాఠీతో ఇంకో దెబ్బ వేశాడు ఎస్.ఐ.

ఆ దెబ్బకి- ముసిల్దాని పళ్ళు కదిలి కొద్దిగా రక్తం మూతి ప్రక్క నుంచి జారింది.

పోలీసులు జులుంకి చుట్టు మూగిన జనంలో క్రోధం పెళ్లుబికింది.

సుమారు యాభై ఏళ్ళ వయసుతో కాస్త బట్ట తలతో వున్న ఒక వ్యక్తి వచ్చి గబ గబా జనం లోంచి దొచ్చుకుని వచ్చి ధైర్యంగా ఎస్.ఐ. చేతిలోంచి లాఠీ గుంజుకున్నాడు.

"ఏంటండీ ఈ అన్యాయం? ఏదో పేదరాలు. మనవడు వచ్చి ఆ ముసల్ది ఏడుస్తుంటే అలా కొడతా రేంటి?"

ఎస్.ఐ. వ్యంగ్యంగా నవ్వాడు.

"ఆ మీ లాంటి ధర్మ ప్రభువులు వుండబట్టే ఈ ముసిల్ది ము... ఇలా తయారైంది. ఇది చేసే వెధవ పన్లకి లాఠీతో కొట్టడం కాదు... ఈ ముసిల్ది ముం......... నిలువునా నరికిని పాపంలేదు. స్టేషన్‌కి రండి. దీనిమీద ఎన్ని రకాల కేసులు నమోదు అయ్యాయో చూపిస్తాను. ఈ ముసలి దానికి నలుగురు కొడుకులు. ఆ నలుగురూ గూండా వెధవలు. సిటీలోనే కాక చుట్టు ప్రక్కల నాలుగు వూళ్ళ వరకు నెంబర్ వన్ రౌడీలు. కొడుకులకి బుద్ధి చెప్పడం పోయి వాళ్ళకి తందానా అంటుంది ఈ ముసిల్ది."

"అలాగా!?" పెద్ద మనిషి విస్తుబోయాడు.

ఎస్.ఐ. ఒంకరగా నవ్వి అన్నాడు. "అంతేనా? ఇంకా వినండి దీని కథ. ఈ రోజు తెల్లవారు ఝామున హై వేలో ఆక్సిడెంట్ జరిగింది. ఆ ప్రమాదంలో ఈ

### పనికిరానిది

ఒక రోజు పార్లమెంటులో ప్రధాని నెహ్రూజీ 1961లో జరిగిన ఇండియా-చైనా సరిహద్దుల వివాదం గురించి ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని సమర్థిస్తూ మాట్లాడుతూ-

"చైనా ఆక్రమించిన మన దేశం భూమి ఎందుకూ పనికిరాని బీడు. అందులో గడ్డిపోచ కూడా మొలవదు" అని అన్నాడు. నెహ్రూ ప్రసంగం అయిన వెంటనే మహావీర్ త్యాగి, గొప్ప పార్లమెంటు సభ్యులలో ఒకరైనవారు లేచి "నా తలను ఒకసారి తిలకించండి" అని తన బోడి తలను చూపిస్తూ "ఈ తలమీద కూడా ఒక గడ్డిపోచ కూడా మొలవదు. కనుక ఇది ఎందుకూ పనికిరానిది అని అనగలరా?" అని అన్నాడు అందరితోపాటు నెహ్రూజీ కూడా విరగబడి నవ్వాడు.

— కోలార్ కృష్ణ అయ్యర్




కుర్రాడు చనిపోయాడు. ఆ సమయంలో రోడ్డు మీద జనం లేరు. కానీ ఈ ముసిల్దాని కొడుకు లిద్దరూ అక్కడే వుండడంతో ఈ వార్తని తల్లికి చేర వేశారు. తెల్లవారు ఝామూ చీకటిగా వుండడంతో లారీ వాడు తప్పించుకున్నాడు. ఒకరొకరుగా శవం చుట్టూ జనం కూడే లోపుగానే ఈ ముసల్ది ముం... లబలబలాడుతూ ఆ కుర్రవాడు తన మనవడే అని తెచ్చి ఇక్కడ శవంతో వ్యాపారం చేస్తోంది.

నిన్న తెల్లవారు ఝామున ప్రయివేటుకని వెళ్ళిన కొడుకు కనిపించడంలేదని ఈ కుర్రాడి తల్లితండ్రులు కేసు బుక్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఏడుస్తూ కూర్చున్నారు. ఆక్సిడెంట్ జరిగిన చోట రోడ్డు ప్రక్కగా ఓ ముళ్ళపొదలో ఈ కుర్రావాడి పుస్తకాల సంచి దొరికింది. వీటి సహాయంతో ఆక్సిడెంట్ అయిన కుర్రవాడు ఫలానా అని తెలుసుకో గలిగాం. పసి పిల్లవాడి శవం మీద డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో ఇలా వీధి నాటకం ఆడే ముసిలి ము... కొట్టక ఏం చెయ్యాలో చెప్పండి..."

ఏక బిగిని కేసు హిస్టరీ చెప్పి ఎస్.ఐ. ముసిలి దాని రెక్క పట్టి గుంజి "నడువ్" అని హుంకరిస్తూ జీపు వైపు తోశాడు. ఇద్దరు పోలీసులు ముసిల్దాన్ని ఎత్తి జీపులో పడేశారు.

మరో ఇద్దరు పోలీసులు నేల మీద దుప్పటి ముసుగులో దీర్ఘ నిద్రలోవున్న కుర్రవాడి శవం మీద బట్ట తొలగించారు.

లారీ చక్రం నడుం మీంచి పోవడంతో ఒళ్ళంతా చితికిపోయి నెత్తురు గెడ్డ కట్టి ఎర్రగా ముద్దలా వున్న ఆ పసివాడి శవాన్ని చూస్తూనే చుట్టూ మూగిన జనం



లోంచి "హా...... శివ...... శివా......" అన్న శబ్దం గుండెల్ని చీల్చుకుని పలికింది."

ఎస్.ఐ. జేబులోంచి కుర్రవాడి స్కూలు ఐడెంటిటీ కార్డు బయటికి తీసి ముఖం గుర్తు పట్టి పోలీసులకి సైగ చేశాడు.

పోలీసులు దుప్పటితో సహా జాగ్రత్తగా ఆ పసివాడి శవాన్ని ఎత్తి జీపులో పడుకోపెట్టారు.

ఇందాకా ముసల్దాని మీద కడివెడు సానుభూతి చూపించిన జనమే ఇప్పుడు గజ్జి కుక్కని చూసినట్టు చూసి రాళ్ళు విసరటానికి సిద్ధంగా వున్నారు.

ఆ మూడు కాళ్ళ ముసల్ది మాత్రం "నా మనవడా ... అయ్యో......" అంటు ఇంకా కల్లబొల్లి ఏడుపులు ఏడుస్తూనే వుంది.

కాని మునుపటిలా ఆ ఏడుపులో జీవంలేదు. హృదయాల్ని కదిలించడం లేదు. ఆ ఏడుపులో 'జీర' వుంది. అపశ్రుతి వుంది.

చూస్తూ వుండగానే జీపు కదిలిపోయింది.

అంత వరకూ వినోదం చూస్తూ గుమిగూడిన జనం "లోకం ఎంత మారిపోయింది?" అని ముక్కు మీద వేళ్ళు వేసుకుని కదిలి పోసాగారు.

ఇన్నాళ్ళు లోకం మారింది అని అంతా అంటుంటే "కాబోలు..." అనుకునే వాడు రామ్మూర్తి.

కాని ఇప్పుడు మాత్రం -

"అవును, నిజమే, లోకం చాలా మారిపోయింది.

దయా దాక్షిణ్యం రోజురోజుకి అడుగంటుకు పోతూంది. అనుకోకుండా వుండలేక పోయాడు.

'ఆడది' అంటే అమృతమే అనుకున్నాడు. ఇన్నాళ్ళూ కాని ఆ ముసల్దాన్ని చూశాక ఆడవాళ్ళలో పాషాణాలు కూడా వుంటారని మొదటి సారిగా అర్థం అయ్యింది రామ్మూర్తికి.

చిన్నగా నిట్టూరుస్తూ సైకిల్ ఎక్కి పెడల్ మీద భారంగా కాలు తొక్కాడు.

"...... ఆడదే ఆధారం
మనిషికి ఆడదే ఆరంభం
ఆడదే సంతోషం
మనిషికి ఆడదే సంతాపం......" హోరున గ్రామ ఫోన్ మోతతో ఏదో సినిమా బండి అతని ప్రక్కనుంచే దూసుకు పోయింది.

●

